RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER





ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 401 పేజీలు : 6 వెల: రూ : 2 మంగళవారం, 2 జూలై 2024

# గ్రేటర్ హైదరాబాద్ విపత్తుల నిర్వహణకు కొత్త పేరు.



వాస్తవ తెలంగాణ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగానికి అత్యంత కీలక బాధ్యతలు అప్పగించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకనుగుణంగా వ్యవస్థాగత మార్పులతో పాటు, బాధ్యతల పంపిణీ జరగాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో సోమవారం సాయంత్రం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హెచ్ఎండీఏ, మూసీ డెవెలప్మెంట్ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ భౌగోళిక పరిధిని విస్తరించనున్న దృష్ట్యా విపత్తుల నిర్వహణ విభాగం పరిధిని కూడా ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. జీహెచ్ఎంసీ, దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు ఈ విభాగం సేవలు అందించేందుకు అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. ఇకపై ఈ విభాగాన్ని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ (హైడ్రా) అని పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. డీఐజీ స్థాయి అధికారి ఈ విభాగానికి డైరెక్టర్గా, ఎస్పీ స్థాయి అధికారులు అడిషనల్ డైరెక్టర్లుగా ఉండేలా చూడాలని సీఎం చెప్పారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ బోర్డు, సిటీ ట్రాఫిక్, వివిధ విభాగాల నుంచి ప్రత్యేక టీమ్లను ఈ విభాగంలో నియమించాలని సూచించారు. కేవలం వరదలు, ప్రమాదాలు సంభవించినప్పుడే కాక ఇకపై విపత్తుల నిర్వహణ విభాగం సిటీ ప్రజలకు నిరంతరం సేవలు అందించేలా పునర్వవస్థీకరణ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నగరంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలన్నింటిలో హైడ్రా క్రియాశీలంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దాదాపు రెండు వేల కిలోమీటర్ల జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలను పరిరక్షించటం, సిటీలోని నాలాలు, ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురవకుండా కాపాడే కీలక బాధ్యతలను ఈ విభాగమే చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీంతో పాటు హోర్డింగులు, ఫ్లెక్సీల నియంత్రణ, తాగు నీటి పైపులైన్లు, విద్యుత్ సరఫరా లైన్లు, డ్రైనేజీలు, వరద నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ వ్యవహారాల్లో ఈ విభాగం సేవలను అందిస్తుంది. అందుకు వీలుగా ఈ విభాగం పునర్వ్యవస్థీకరణ, సిబ్బంది, విధులు, నిధుల కేటాయింపు, బాధ్యతలపై ముసాయిదా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ సిటీకి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చేలా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని అధికారులను అప్రమత్తం చేశారు.

# ఏపీలో పెన్షన్ల పండగ



వాస్తవ తెలంగాణ న్యూస్ :ఏపీలో పండుగ వాతావరణం కనిపించింది. ఇంటికొచ్చిన పెన్షన్ డబ్బులతో.. అవ్వాతాతల ముఖాలు వెలిగిపోయాయి. పెరిగిన పెన్షన్ నేరుగా ఇంటికే రావడంతో.. లబ్దిదారులు ఫుల్ ఖుష్ అయ్యారు. ఒక్కరోజులోనే దాదాపుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఫినిష్ చేసింది ఏపీ సర్కార్. అయితే అధికారంలోకి రాగానే పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన కూటమి సర్కార్.. ఆ హామీని పక్కాగా అమలు చేసింది. మూడు వేల రూపాయల ఫించన్ను నాలుగు వేలు చేస్తూ.. నేరుగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి అందజేసింది. అంతేకాదు పెండింగ్లో ఉన్న ఫెన్షన్ను సైతం అవ్వతాతల చేతిలో పెట్టింది ఏపీ సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా లబ్దిదారులకు పెన్షన్లను అందింది. ఉదయం 6 గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం షురూ అయ్యింది. గుంటూరు జిల్లా మంగళగిరిలో పెన్షన్ల పంపిణీని ప్రారంభించారు ఏపీ సీఎం చంద్రబాబు. పెనుమాక ఎస్టీ కాలనీలో బానావత్ నాయక్ కుటుంబానికి మొదటి పెన్షన్ అందజేశారు. పూరి గుడిసెలో ఉంటున్న లబ్ధిదారుని ఇంటికి వెళ్లి నగదు అందించారు నయా సీఎం. పెన్షన్ల పంపిణీ కంటే ఆనందమైన రోజు తన జీవితంలో మరొకటి ఉండదంటూ ఫుల్ హ్యాపీగా ఫీలయ్యారు. ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్లు అందజేశామన్నారు. అలాగే ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన 35 రూపాయల పెన్షన్ను ఇవాళ 4 వేల రూపాయలకు పెంచిన ఘనత తనకే దక్కుతుందన్నారు చంద్రబాబు.

# లోక్ సభను కుదిపేస్తున్న నీట్ అంశం.

వాస్తవ తెలంగాణ న్యూస్ : లోక్ సభలో పాలక, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది. నీట్ వ్యవహారంపై చర్చ జరగాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. అయితే రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై చర్చించాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్షాన్ని కోరుతున్నారు. ఎంపీలుగా ప్రమాణ స్వీకారం చేసిన త-రువాత పార్లమెంట్ సమావేశాలు జూన్ 1 నుంచి తిరిగి ప్రరంభమయ్యాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం జరిపేందుకు అధికార పక్షం సిద్ధమైంది. ఈ క్రమంలోనే నీట్ పేపర్ లీకేజీపై చర్చకు పట్టుబట్టింది ప్రతిపక్షం. అయితే రాష్ట్రపతి అంశం చర్చించేంత వరకూ ఇతర అంశాలపై చర్చ జరగడం సభా సాంప్రదాయం కాదని స్పీకర్ సూచించారు. అలాగైతే రాష్ట్రపతి ధన్యవాద తీర్మానం త-రువాత వెంటనే నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై ఒకరోజు పూర్తిగా సుదీర్ఘ చర్చ జరగాలని కోరారు ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ. ఈ అంశంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ జోక్యం చేసుకున్నారు. నిబంధనల ప్రకారమే సభ జరుగుతుందని తెలిపారు.



ఇలా వాదప్రతివాదాల మధ్యలోక్ సభలో వాడీవేడిగా చర్చ జరుగుతోంది. ఇక ఇదే సమయంలో రాజ్యసభలోనూ నీట్ వ్యవహారంలో అధికారపక్షంపై విపక్షం విరుచుకుపడుతోంది. ప్రధాని మోదీ టార్గెట్గా ఖర్గే విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజలను మోసగించేలా ప్రధాని మోదీ ఎన్నో నినాదాలు ఇచ్చారన్నారు. ఇన్ని నినాదాలు ఇచ్చిన వ్యక్తి.. మణిపుర్లో మంటలు రగులుతుంటే అటువైపు చూడలేదని విమర్శించారు. ఎన్నో ఎన్నికల సభల్లో మాట్లాడారు కానీ.. మణిపూర్వైపు మాత్రం మోదీ వెళ్లలేదన్నారు విపక్షనేత మల్లిఖర్జున ఖర్గే. 2024 సాధారణ ఎన్నికలు అహంకారాన్ని దించిన ఎన్నికలని పేర్కొన్నారు. వారి అహంకారాన్నిప్రజలు పూర్తిగా దించేశారని ఎద్దేవా చేశారు. 17మంది కేంద్ర మంత్రులు ఈ ఎన్నికల్లో ఓడిపోయారని గుర్తు చేశారు. రైతులను కించపరిచిన మంత్రిని ప్రజలు చిత్తుగా ఓడించారన్నారు. తమ కూటమిని అహంకారమైనదిగా అభివర్ణించారు కానీ ఇప్పుడు వారి అహంకారమే కూలిపోయిందని ఘాటుగా స్పందించారు.

# ఏపీ టెట్ 2024 నోటిఫికేషన్ విడుదల




ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నోటిఫికేషన్ సోమవారం (జులై 1) రాత్రి విడుదలైంది. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రకటించారు. కూటమి సర్కార్ ముందుగా చెప్పినట్లు గానే మెగా డీఎస్సీకి ముందే టెట్ నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్లైన్ విధానంలో జరగనున్న ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలను జులై 2వ తేదీన అధికారిక వెబ్సైట్లో..

# ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొన్న అంబేద్కర్ పూలే సేవ సమితి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 02 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం ఉపాధ్యాయుడు కక్కెరవాడ విరమని అంజి రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ వేడుకలో పాల్గొన్న అంబేద్కర్ పూలే సేవ సమితి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ పాల్గొని పదవి విరమణ పోతుందన్న అంజి రెడ్డి వారికి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...స్థానిక బదిలీలపై వ వెళ్తున్న ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు ఇక్కడ అందించిన సేవలు ఎప్పటి మరవాలేదు బదిలీపై ఎక్కడికైతే వెళ్తున్నారో అక్కడ కూడా ఇలాగే మీ సేవలు అలాగే కొనసాగిస్తారని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బృందం గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పై వ్యర్ధ పదార్థాలు పడేస్తే చర్యలు తప్పవు ఖేఢ్ మున్సిపల్ శాఖ



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 02 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో సోమవారం ఛైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్ ఆదేశాల మేరకు మార్కెట్ లో కూరగాయల దుకాణాల నుండి వెలువడే వ్యర్థాలను రోడ్ పై వేయరాదని వారికోసం ప్రత్యేకంగా చేత్త వాహనం ఏర్పాటు చెయడం జరిగిందనీ ఇక పై రోడ్డు మీద వేసినచో జరిమాన విధిస్తూ చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని నోటీసు

# శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో ఫ్రీ హెల్త్ క్యాంప్ కార్యక్రమం

- పాఠశాల పూర్వ విద్యార్థిని డాక్టర్ మౌనిక రెడ్డి ఆధ్వర్యంలో
- సుశ్రుత హాస్పిటల్ ,ఆర్మూరు వారి సారథ్యం లో ఫ్రీ హెల్త్ క్యాంప్
- డాక్టర్స్ డే సందర్భంగా కార్యక్రమ నిర్వహణ



ఆర్మూర్ జూలై 1 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఆర్మూరు పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థిని డాక్టర్ మౌనిక రెడ్డి (2001-02)బ్యాచ్ మరియు మోర్తాడ్ శిశు మందిర్ పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థి డాక్టర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యం లో ఫ్రీ హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఆర్మూరు లో ప్రముఖ హాస్పిటల్ అయిన సుశ్రుత పిల్లల దవాఖానా మరియు జనరల్ హాస్పిటల్ వారి సారథ్యం లో డాక్టర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహణ చేయడం జరిగినది. శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాల లో చదువుకొని సమాజం లో డాక్టర్లు గా తమ సేవలను అందిస్తున్న తాము చదువుకున్న పాఠశాలలో ఫ్రీ హెల్త్ క్యాంప్ ద్వారా కొంత మందికి అయినా అనారోగ్య సమస్యల పరిష్కారానికి కృషి చేసి ఉచిత మందులు అందించడం తమకు ఆనందంగా ఉందని డాక్టర్ మౌనిక రెడ్డి మరియు డాక్టర్ గణేష్ రెడ్డి లు తెలియజేయడం జరిగినది. దాదాపుగా 300 మంది వరకు పిల్లలు పెద్దలు ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ నీ సద్వినియోగం చేసుకోవడం జరిగినది. వారికి ఉచిత మందుల పంపిణీ కూడా చేయడం జరిగినది. ఈ కార్యక్రమము లో పాఠశాల జిల్లా కార్య దర్శి రవినాథ్,ప్రభందన కారిణి కమిటీ అధ్యక్షులు వంశిక్రిష్ణ,జనార్దన్ కిరణ్,రవికాంత్ , పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ ,మేనేజ్మెంట్ భానుతేజ,అభిమన్యు, మాతజీలు సోనాలి, శైలజ, మంజుల, లత, వేద, నిహారిక, ప్రియాంక, ప్రత్యూష, సిందూజ, విద్యార్థిని విద్యార్థులు,పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డలో నూతన రోడ్డు నిర్మాణాలు చేపట్టాలి





**- తవ్వి వదిలేశారు**
**- చిలుకా నగర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు గోనే శ్రీకాంత్**

చిలుకానగర్, జూలై 1( వాస్తవ తెలంగాణ ):"ప్రజావాణి" లో ఉప్పల్ మున్సిపల్ కమిషనర్ ఆంజనేయులు కు చిల్కానగర్ బిజెపి నాయకులు, బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్, బిజెపి నాయకులు రామరాజు యాదవ్, బీరప్పగడ్డ కాలనీ అధ్యక్షులు రాచకొండ శివకుమార్ చిల్కానగర్ డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలనీల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని బీరప్పగడ్డ లో నూతన రోడ్డు అనుమతులు ఉన్న నిర్మాణం చేయడం లేదని పిర్యాదు చేశారు. అనంతరం గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో చాలా కాలనీల్లో రోడ్లు తవ్వి వదిలేశారని అందువలన గుంతలు ఏర్పడి ప్రయాణికులకు పదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంచిగా ఉన్న రోడ్లు తోలగించి నూతన రోడ్లు వేస్తున్నారని కానీ రోడ్లు పూర్తిగా ధ్వంసమైన బాగలేనిచోట రోడ్లను వేయడంలేదని కనీసం మరమ్మతులు చేపట్టకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని గతంలో కూడ కేవలం నాయకుల ఇళ్ల ముందు నూతన రోడ్లు వేసుకుంటున్నారని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని గోనె శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్య విపరీతంగా ఉందని ఎక్కడ చూసినా మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోందిని కొన్ని బస్తీల్లో తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తుందిని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ కమీటీ సభ్యులు లక్ష్మినారాయణ, నర్సింహ్మా యాదవ్, షేక్ హాసన్, కిరణ్ కుమార్, మణికంఠ, మహ్మద్ సికిందర్, వై. శ్రీధర్, బిజెపి నాయకులు పోలోజు శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.



# శివ నర్సింగ్ హెూమ్ డాక్టర్ రమేష్ ను సత్కరించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



నాచారం, జూలై 1( వాస్తవ తెలంగాణ ): డాక్టర్స్ డే ని పురస్కరించుకుని రాఘవేంద్ర నగర్ లో చాలాకాలంగా శివ నర్సింగ్ హెూమ్ పేరుతో ఎందరో పేదలకు తక్కువ ధరకే వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ రమేష్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ పాల్గొని డాక్టర్ రమేష్ ను శాలువాతో సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంబాబు, సంజన్న, చారి, అశోక్, ఏలియా, ప్రకాష్, ప్రీతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో మహిళను కారుతో ఢీ కొట్టి హత్య





ఉప్పల్, జూలై 1( వాస్తవ తెలంగాణ ):మహిళను ఓ వ్యక్తి కారుతో ఢీ కొట్టి హత్య చేసిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రామంతాపూర్ శ్రీనగర్ కాలనీకి చెందిన పెన్నాం చంద్రమౌళి (47)అనే వ్యక్తి ఉప్పల్ నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఎస్ఎన్ఎస్ రియల్ ఎస్టేట్ డైరెక్టర్ గా ఆఫీస్ నడుపుతున్నాడు. అదే రియల్ ఎస్టేట్ ఆఫీస్ లో రామంతపూర్ కు చెందిన కొమ్మువారి మంజుల (40)ఉద్యోగం చేస్తుంది. రియల్ ఎస్టేట్ డైరెక్టర్ చంద్రమౌళికి మంజులతో మూడేళ్ల నుంచి వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మూడు నెలల నుంచి మరో వ్యక్తితో సదరు మహిళ సన్నిహితంగా ఉందని చంద్రమౌళి అనుమానం పెంచుకున్నాడు. అంతే కాకుండా మృతురాలు చంద్రమౌళి దగ్గర నుంచి రూ. 28 లక్షలు తీసుకొని అడిగితే ఇవ్వడం లేదని తెలిసింది. దీంతో ఆమె మీద కక్ష పెంచుకొని మద్యం సేవించి ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో ఉప్పల్ భగయత్ కు తీసుకవచ్చి కారుతో ఢీ కొట్టి హత్య చేశాడు. నిందితుడు నేరుగా ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి లొంగిపోయాడు. మృతురాలికి ఒక కొడుకు ఒక కుమారుడు ఉన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బి ఈ ఎల్ కంపెనీ ద్వారా మంజూరైన సిఎస్ఆర్ నిధులతో మరమ్మత్తు పనులు





**- ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్**

కాప్రా, జులై 1( వాస్తవ తెలంగాణ ):మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ ద్వారా మంజూరైన సిఎస్ఆర్ నిధులతో మరమ్మత్తు పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ జనరల్ మేనేజర్స్ కే. శ్రీనివాస్, సిహెచ్ విశ్వనాథన్, కందుకూరి రవి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వస్తువుల ఏర్పాటుకు భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ముందుకు వచ్చి సహాయం చేస్తుందని, పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనుల అంచనా విలువ రూపాయలు 15 లక్షలు, ఈ నిధులతో పాఠశాల ప్రహరీ గోడ, నీటి పంపు, టాయిలెట్స్, మెయిన్ గేటు ఏర్పాటుకు ఉపయోగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేందర్ రెడ్డి, సిబ్బంది, స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, యాదగిరి, వెంకటాచారి, సుధాకర్, భూపతి అశోక్, ఉల్లెం బాలరాజు, కత్తుల రాజ్ కుమార్, కొయ్యడ జైపాల్, పూస రమేష్, గడియారం రామకృష్ణ, చక్రవర్తి, నిసార్ అహ్మద్ గోరి, భూపాల్ గౌడ్, వసంతరావు, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు ఫీజులు తగ్గించాలని మాజీ మంత్రి మల్లారెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, జూలై 1( వాస్తవ తెలంగాణ ):మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పేద విద్యార్థులకు మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులు తక్కువ చేయాలని కోరడం జరిగింది. సానుకులంగా స్పందించిన మల్లారెడ్డి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లు వచ్చిన ఆర్థిక స్తోమత లేక చదువుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. అలాంటివారికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో సంప్రదించి వారికి చెల్లించే ఫీజులో వెలుసుబాటు కల్పించేందుకు ధనవంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మెడిసిన్ సీటు వచ్చి చదివే స్తోమత లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ఐదు సంవత్సరాల ఫీజులు తానే చెల్లిస్తూ అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రాములు , నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం మహంకాళి దేవాలయం నూతన కమిటీని సన్మానించిన పరమేశ్వర్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్







ఉప్పల్, జులై 1 ( వాస్తవ తెలంగాణ ):నాచారం మహంకాళి దేవాలయం అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన ఛైర్మెన్ ధర్మ కర్తలు బాధ్యతతో కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కోరారు సోమవారం ఉప్పల్ లోని ఆయన నివాసంలో ఉప్పల్ నియోజకవర్గ నాచారం మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి దేవాలయం ఎండోమెంట్, ప్రభుత్వ సహకారంతో నూతన చైర్మన్ లను సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా దేవాలయ చైర్మన్ గా ఎన్నికైన వారు దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించిన ఈ నేపథ్యంలో తదనుగుణంగా దేవాలయం అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం పాలక కమిటీకి ఉన్నదని పేర్కొన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పదం లో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు తాను తోడ్పడుతూ నాచారం ప్రజలు ఆకాంక్షించిన రీతిలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు సంవత్సరకాలం పాటు ఈ కమిటీ ఉంటాయన్నారు. రానున్న మహంకాళి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ప్రజల భక్తుల అభీష్టం మేరకు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని కమిటీకి సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో గొప్ప పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అద్భుతమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందని పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ గా గుంటుక కృష్ణ రెడ్డి ,సభ్యులుగా కతుకూరి శ్రీనివాస్ రెడ్డి ,కొప్పోజి ప్రవీణ్ ,బొమ్మన పూర్ణిమ ,మేడల ప్రేమ్ కుమార్ గౌడ్ ,వర్కల మహేష్ యాదవ్ ,కాసుల మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాలని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం : కార్పొరేటర్ బన్నాల





చిలుకా నగర్, జూలై 1 (వాస్తవ తెలంగాణ న్యూస్ ):చిల్కానగర్ డివిజన్లోని ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన ప్రధాన ఉపాధ్యాయులు అంజి రెడ్డి, ఇద్దరు టీచర్లు సోమవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ను కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీతా మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి కి అదేవిధంగా బదిలీపై వచ్చిన ఇద్దరు టీచర్లకి శుభాకాంక్షలు తెలుపుతూ చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలని, పిల్లలని బాధ్యతగా చూసుకోవాలని అదేవిధంగా పాఠశాల అభివృద్ధి కొరకై ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనని సంప్రదించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పాఠశాలలో కావలసిన వసతులని అన్నిటిని సమకూరుస్తానని అదేవిధంగా చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సుదర్శన్, జంగారెడ్డి , పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ వి బెంగళూర్ అయ్యంగార్ బేకరీ ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






చిలుకానగర్, జూలై 1( వాస్తవ తెలంగాణ ):చిల్కానగర్ డివిజన్లోని ప్రశాంత్ నగర్ ప్రధాన రహదారి లో నిర్వాహకులు అశోక్ ఏర్పాటు చేసిన ఎస్ ఎల్ వి బెంగళూరు అయ్యంగార్ బేకరీ ని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారీ లక్ష్మారెడ్డి కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రత విషయంలో కానివ్వండి వ్యాపార విషయంలో కానివ్వండి ఎంతో అనుకూలంగా ఉంటుందని , దీనికి బెంగళూరు నుంచి వచ్చే స్థిరపడ్డ అశోక్ ఆదర్శమని అన్నారు. అదేవిధంగా అశోక్ నీ అభినందిస్తూ బేకరీలో నాణ్యమైన వస్తువులని తయారుచేయాలని పేద ప్రజలకు కూడా అందుబాటులో ఉండే విధంగా ధరలపై నియంత్రణ ఉంచుతూ తన వ్యాపారం మూడింతలు ఎదగాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, పల్లె రాజ్ కుమార్, చేర్యాల శ్రీనివాస్, పిట్టల నరేష్, మాస శేఖర్, రామానుజం , శ్రీనివాస్ యాదవ్, అశోక్ చారి, అలిబిలి మహేందర్ , బాలు, బాలేందర్, నర్సింగ్ నేత, కుమార్, సోమిరెడ్డి, కైలాసపతి, నాగప్ప,శ్యామ్,బాలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని కలిసిన...

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి-శంకర్పల్లి



వాస్తవ తెలంగాణ న్యూస్:తెలంగాణ ముద్దుబిడ్డ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఢిల్లీలోని తన నివాసంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం లోని బిజెపి కార్యకర్తల సమస్యల గురించి మరియు పలు అభివృద్ధి పనుల గురించి చర్చించామన్నారు.

# నర్సరీ పాలు త్వరగా పూర్తి చేయాలిబీ శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో నర్సరీ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఈ సందర్భంగా శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నర్సరీ పనులు త్వరగా కంప్లీట్ చేయాలని కాంట్రాక్టర్లకు కమిషనర్ సూచించారు. ఈ నర్సరీ పనులు పర్యవేక్షణ కమిషనర్ తో పాటు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ జయరాజ్, వార్డు ఆఫీసర్లు శ్రీనివాస్, వర్కింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ అమర్నాథ్, పర్యవేక్షించారు.

# గడిచిన 5 సంవత్సరాలు సేవ చేసే భాగ్యం కలిగించినందుకు కృతజ్ఞతలు



నర్సాపూర్,వాస్తవ తెలంగాణ//గడిచిన 5 సంవత్సరాలపాటు సేవ చేసే భాగ్యం కలిగించినందుకు ఓటర్లకు, ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని నర్సాపూర్ వైస్ ఎంపీపీ పి వెంకట నర్సింగరావు అన్నారు. ఈనెల 4వ తేదీతో ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా సోమవారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో చివరి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పి వెంకట నర్సింగరావు విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఎంపీటీసీగా నన్ను గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించిన చిన్నచింతకుంట,పెద్దచింతకుంట ఓటర్ మహాశయులకు, గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. గడచిన పదవీకాలంలో సర్పంచ్ లు ,ఆయా శాఖల అధికారులు తమకు సహకరించారని తెలిపారు. వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మునుముందు ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేస్తానని వైస్ ఎంపీపీ పి వెంకట నర్సింగరావు అన్నారు.

# పాఠశాలలో బుక్స్ పంపిణీ చేసినా నాగాలింగేశ్వర స్వామీ ట్రస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి : పాల్గొన్నా చైర్మెన్ చంద్రారెడ్డి



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగరం మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో మరియు ప్రైమరీ స్కూల్లో నాగలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ స-ుమారుగా 900 పైగా బుక్స్ నూ విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడే విధంగా అన్నీ తరగతుల వారికి ఇవ్వడం జరిగింది. ఈ బుక్స్ ట్రస్టు చైర్మన్ మదిరెడ్డి ప్రతప్ రెడ్డి ఆధ్వర్యం లో వేధపండిత అనుభజ్ఞులు రామకృష్ణ శర్మ మరియు నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బుక్స్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ చంద్ర రెడ్డి మరియు గుడి ట్రస్ట్ చైర్మన్, ప్రతాపరెడ్డి, భారత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాములు, సభ్యులు నర్సింగ్ నాయిా, పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం: ఎంపీడీవో వెంకయ్య గౌడ్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: నేడు శంకర్పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ ధర్మన్న గారి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఉంటుందన్నారు. సమావేశానికి మండలంలోని జడ్పిటిసి, ఎంపిటిసిలు ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

# నెంబర్ ప్లేట్ సరిగా కనబడకుండా టాపరింగ్ చేయడం చట్టరీత్య నేరం

**చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం**
**లైసెన్సు లేకుండా నడిపిన వాహనాలు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్**



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: వాహనదారులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం అన్నారు. సోమవారం శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి డ్రైవింగ్ లైసెన్స్ లేనటువంటి నెంబర్ ప్లేట్ లేనటువంటి వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో వాహనాలకు నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేసిన మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... లైసెన్స్ లేకుండా వాహనాలను నడపొద్దు అన్నారు. నెంబర్ ప్లేట్ సరిగా కనబడకుండా టాపరింగ్ చేయడం చట్టరీత్య నేరమన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని అలా ఇచ్చిన ఎడల య-ుజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ సీటు బెల్ట్ ధరించి వాహనాల నడపాలని సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు.

# రోడ్లను శుభ్రం చేసే వాహనం బ్యాటరీలు చోరీ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ కి చెందిన 96 లక్షల రూపాయలతో రోడ్లను శుభ్రం చేసి చెత్త క్లినిక్ వాహనాన్ని వారం రోజుల క్రితం కొనుగోలు చేశారు. ఈ వాహనాన్ని ప్రారంభించక ముందే కొందరు దొంగలు బ్యాటరీని ఎత్తుకెళ్లారు. మున్సిపల్ కార్యాలయంలో రాత్రి సమయంలో ఇద్దరు వాచ్మెన్లు ఉన్నా కూడా దొంగతనం జరగడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కమిషనర్ ప్రసాద్ తెలిపారు. కొత్త వాహనాల చోరీ జరగడంతో మరి ఇకముందు ఎన్ని చోరీలు జరిగాయి అనేది ఎవరికి అర్థం కాకుండా ఉందని వారు తెలిపారు. ఇకముందు చోరీలు జరగకుండా ఉండాలంటే సీసీ కెమెరాలు మున్సిపాలిటీకి ఇరువైపులా అమర్చాలని ఆయన తెలిపారు.

# కార్మికుల కోర్కెల దినాన్ని జయప్రదం చేయండి



**-మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ.**
**-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.**

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ//కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గత పదేళ్లుగా సాగించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. సోమవారం మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో గెలిచిన ఎంపీలు పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేయకముందే మతోన్మాదం, కార్పొరేట్ శక్తులకు లాభాలు ఒడిసి పట్టేందుకు రంగంలోకి దిగారని గుర్తుచేశారు. నేషనల్ మనిటైజేషన్ పైపులైన్ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను లీజుకివ్వడం, అమ్మివేయడం, ప్రైవేటీకరణ చేయడంలోనే కనిపిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మంచిర్యాల జిల్లాలో బొగ్గు బ్లాకును కేంద్ర ప్రభుత్వం బహిరంగ వేలం వేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. దుర్మార్గంగా కార్మికులను బలిపశువులు చేస్తూ లేబర్ కోడ్ లను అమలు చేస్తాం అనడమే నిధర్శనం అన్నారు. కనీస వేతనం 26 వేలు అమలు చేసి, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లింపు, ఓపిఎస్ రద్దు, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తింపు వంటి అంశాలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడం, కార్మికుల సమ్యలపై కనీసం స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర విధానాలకు అనుగుణంగా 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో పనిచేస్తున్న కార్మికులకు కొత్త జీఓ లను విడుదల చేసిందని, జీ ఓ లో కనీసం ఒక పైన కూడా వేతనం పెంచలేదని మండిపడ్డారు. కేంద్ర బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటే పోరాటాలను తీవ్రతరం చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, వారు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే కార్మికుల కోర్కెలు దినం జులై 10న జరిగే ధర్నాల్లో జిల్లా కార్మికవర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుష్ప, రాములు, అశోక్, శంకరయ్య, సంగీత, అనితా, నర్సింలు, దేవయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి సిఐటియు.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో సోమవారం ఆశ వర్కర్ల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం నెలకు 20 వేల రూపా-యలు ఇవ్వాలని డిమాండ్ చేశారు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10వ తేదీన డిమాండ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశ వర్కర్లకు ప్రస్తుతం ఇస్తున్నటువంటి జీతం ఏమాత్రం సరిపోదని నిత్యవసర వస్తువులు అన్ని పెరగడంతో విద్యార్థులను సాధించుకోలేని దీనస్థితిలో ఆశ వర్కర్లు ఉన్నారని ఆయన తెలిపారు. లక్షలలో జీతాలు ఇస్తున్నారు కానీ గవర్నమెంట్ ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వక లేక పోతుందని ఆయన డిమాండ్ చేశారు.

# మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి పట్టణ మాజీ సర్పంచ్ బేరి ఈశ్వర్ ఘనంగా జన్మదిన వేడుకలు



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు కలిసి భేరి ఈశ్వర్ ని శాలువాతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దామన్నగారి ప్రభాకర్, మున్సిపల్ కౌన్సిలర్స్ సాయిపేట శ్రీనివాస్ కురుమ,జాకట దేవరాజ్, పెంజర్ల స్వామి యాదవ్, నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్,కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి,నారెడ్డి రవీందర్ రెడ్డి, బత్తుల మధుకర్ యాదవ్, పానుగంటి రవీందర్,సాయిపేట మల్లేష్ కురుమ,సురేష్, కనకాల శివ కుమార్, రాజు, దుర్గం వెంకటేష్ ముదిరాజ్,రాజశేఖర్ రెడ్డి,ఉదండపురం సత్యనారాయణ మహేష్,వాసు,బబ్లూ,దుర్గం శివ శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి పట్టుబడ్డ ప్రైవేట్ విద్యాసంస్థల బస్సు డ్రైవర్.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా పట్టణంలో విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు సిఐలు సుమన్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు సోమవారం నిర్వహించారు. ప్రవేటు కళాశాలైన బి వి ఆర్ ఐ టి కళాశాల బస్సు ను నడిపించే డ్రైవర్ ఇసాక్ అహ్మద్ మద్యం సేవించి పట్టుబడ్డారు. బస్సును సిజెసి నిందితున్ని కోర్టులో హాజరు పరిచారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐలు హెచ్చరించారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఇలాంటి కళాశాలకు నడిపించే డ్రైవర్ మద్యం మత్తులో ఉండరాదని ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఇబ్బంది అవుతుందని సిఐ సుమన్ లాల్ నాయక్ తెలిపారు.

# ఎస్ బి ఐ ఫౌండేషన్ మరియు భవిష్య భారత్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దినోత్సవం.

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 02 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :



సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం రాయిపల్లి గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్బిఐ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ బి ఐ ఫౌండేషన్ మరియు భవిష్య భారత్ వారు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఎస్ బి ఐ ఆవిర్భావం మరియు బ్యాంకింగ్ రంగంలో అందించే సేవల గురించి విద్యార్థులు ఉపన్యసించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవల గురించే కాకుండా ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నేరాల గురించి వివరించి జాగ్రత్త వహించాలని తెలుపుతూ ఉపన్యాసంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, భవిష్య భారత్ సభ్యులు మరియు విద్యార్థులు



# జిల్లాలలో 14 మంది పోలీసుల బదిలీలు.

సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలో 14 మంది పోలీసు అధికారులు బదిలీ చేస్తూ ఎస్పి రూపే సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో ఇద్దరు ఎస్ఐలు, ఐదుగురు హెడ్ కానిస్టేబుల్, ఏడుగురు కానిస్టేబుళ్లు ఉన్నారు. సాధారణ బదిలీలు భాగంగా అనే వీరిని బదిలీ చేసినట్లు తెలిపారు. బదిలీ అయినా పోలీసులు వెంటనే వారికి కేటాయించిన పోలీస్ స్టేషన్లో చేరాలని ఆయన సూచించారు.

# పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన తుడి శ్రావణ్ కుమార్ కు జ్యోతిష రత్న, జ్యోతిష భూషణ్ ప్రసన్న

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)జాతీయ హిందూ టెంప్ ట్రస్ట్. ఇంటెన్ ఆధ్యాత్మికంలో1వ అంతర్జాతీయ హిందూ దేవాలయాలు ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సమావేశం అవార్డుకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన తుడి శ్రావణ్ కుమార్ కు జ్యోతిష రత్న, జ్యోతిష భూషణ్ ప్రసన్న చక్రవర్తి, అవార్డులను అందుకున్నాడు.తమిళనాడు,విల్లుపురం లోఆస్ట్రో గురు-స్వామి, నరసింహ ఉపాస డాక్టర్ జె .విశ్వనాథన్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. శ్రావణ్ కుమార్ అవార్డులు తీసుకున్న సందర్భంగా తన మిత్రులు స్నేహితులు బంధువులు హర్షం వ్యక్తం చేశారు.



# ఏటిగడ్డసంగెం ,మాలపాడ్ వరకు ధ్వంసమైన రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి రవాణా సౌకర్యం కల్పించాలి.-డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్.

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆత్మకూర్ నుండి ఏటిగడ్డసంగెం మీదుగా మాలపాడ్



గ్రామం వరకు పూర్తిగా ధ్వంసమైన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య( డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఏటిగడ్డసంగెం గ్రామంలో గుంతలమయమైన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ యువకులతో కలిసి రోడ్డుపై నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామం నుండి ఏటిగడ్డసంగెం మీదుగా మాలపాడు గ్రామం వరకు ఉన్న రోడ్డు అడుగడుగునా పెద్దపెద్ద గుంతలమయం కావడంతో గ్రామ ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండల కేంద్రానికి రాకపోకల సాగించాలంటే ఇదే దారి నుండి ప్రయాణించాలి.ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది.కానీ గుంతలమయమైన రోడ్డుతో బస్సు కూడ రావట్లేదు. అనేకమంది ఈ గ్రామాల విద్యార్థులు సరైన రవాణా సౌకర్యం లేనందున విద్యకు దూరమవుతున్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లాలన్న ఈ రోడ్డు సరిగ్గా లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి ఆత్మకూరు నుండి ఏటిగడ్డ సంఘం మీదుగా మాల పహాడ్ గ్రామం వరకు పూర్తిగా ధ్వంసమై గుంతలమయమైన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ఈ గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్,గ్రామ యువకులు నాగరాజు, పి. అనిల్,నాగరాజు,మాణిక్యం,నవీన్,ప్రభాకర్,మల్లేషం,మోహన్ రెడ్డి,శ్రీకాంత్,రాజు,గణేష్,ప్రవీణ్,రామకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నార

# ఆత్మ కమిటీగా చైర్మన్ ప్రమాణస్వీకారం సభ్యులు

సదాశివపేట వాస్తు తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఆత్మ కమిటీ డైరెక్టర్గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గౌ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి శాలువా పూలమాల తో సన్మానించి కమిటీ శాలువాతో రాములు గౌడ్. నాగిశెట్టి డైరెక్టర్లకుతెలియజేయడం జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కంది కృష్ణ మరియు ఎనిమిదవ వార్డ్ మిత్రులు సుదర్శన్ రెడ్డి వీరన్న స్వామి విఠల్ రెడ్డి శివాజీ జవేద్ బాయి దత్తు కలిసి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



# ఎస్ జి టి బదిలీలలో అన్ని ఖాళీలను చూపించాలి.





శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :ఎస్ జి టి బదిలీలలో అన్ని ఖాళీలను చూపించాలి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలలో భాగంగా ఎస్ జి టి ఉపాధ్యాయుల బదిలీలలో అన్ని ఖాళీలను చూపించాలని టి యు టి ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి డేవిడ్ ఎండి మునీర్ పాష. లు డిమాండ్ చేశారు. ఎస్ జి టి బదిలీలలో జిల్లా విద్యాశాఖ ఇచ్చిన సీనియార్టీ లిస్టు కు వెబ్ ఆప్షన్ సందర్భంగా ప్రదర్శితమవుతున్న లిస్టులకు తేడా ఉందని ప్రతి పాఠశాలకు మంజూరైన పోస్టుల కంటే తక్కువ సంఖ్యలు ఖాళీలు చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గౌరవ ముఖ్యమంత్రి ప్రతి ఊరిలో తండాలో పాఠశాల ఉండేటట్లు చూస్తామని జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలను తెరిపిస్తామని చెప్పిన హామీని గుర్తు చేశారు దానికి భిన్నంగా ఉన్న పోస్టులలో కోత పెట్టడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎస్ జి టి బదిలీలకు సంబంధించి వందల సంఖ్యలో వెబ్ ఆప్షన్ పెట్టుకోవడం చాలా ఇబ్బంది కరంగా ఉందని ఎస్జీటీల బదిలీలను విడుతల వారిగా నిర్వహించి ప్రతి విడతకు 250 మంది చొప్పున ఉపాధ్యాయలకు అవకాశం కల్పించాలని విద్యాశాఖ ను కోరారు అదేవిధంగా టెక్నికల్ సమస్యలు తలెత్తకుండా సాఫీగా జరిగేటట్టు చూడాలని కోరారు సమయానికి వెబ్ ఆప్షన్లు ఓపెన్ కాకపోవడం వల్ల గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నయని అందుచేత కొంత సమయాన్ని అదనంగా ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.

# బైక్ దొంగల ముఠా అరెస్టు 12 బైకులు స్వాధీనం చేసుకున్న తూప్రాన్ పోలీసులు: అభినందించిన జిల్లా ఎస్పీ బాలస్వామి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : బైకు దొంగతనాలు చేస్తున్న ముఠాను పట్టుకున్న మెదక్ జిల్లా తూప్రాన్ పోలీసులు.మెదక్ జిల్లా తూప్రాన్ పరిదిలో వరుస బైక్ దొంగతనాల కేసులో ఇద్దరు నేరస్తుల అదుపులోకి తీస్కొని రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పి బాలస్వామి తెలిపారు.తూప్రాన్ మున్సిపల్ లోని పోతారాజ్ పల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన ఇద్దరు వ్యక్తులు సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మైలారం గ్రామానికి చెందిన స్వామి,మల్లేష్ లను అదుపులోకి తీసుకుని విచారించగా వరుస బైక్ దొంగతనాలు చేసినట్లు ఒప్పుకోగా దొంగలించిన 12బైక్ లను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్పి తెలిపారు.ఈ నిందితులపై తూప్రాన్, మనోహరాబాద్,కుకునూర్ పల్లి ,ములుగు,గజ్వెల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ లను దొంగయించినట్లు తెలిపారు.విరిపై ఆయా స్టేషన్ లో కేసులు నమోదు అయినట్లు ఎస్పి తెలిపారు.అదే విధంగా వాహనదారులు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడపరాదని అన్నారు.నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం,తప్పుడు అర్సి లతో వాహనాలో ప్రయాణం చేయడం నేరం అని ఎవరైనా పట్టుపడితే చట్టప్రకారం చర్యలు తీస్కుంటామని తెలిపారు.బైక్ దొంగతనాలు కేసు చెదించిన సిబ్బందిని ఈ సందర్బంగా ఎస్పి అభినందించారు.ఈ సమావేశంలో డిఎస్పి వెంకట్ రెడ్డి, సీఐ రంగా కృష్ణ . ఎస్సై లు శివానందం ,యాదగిరి , కానిస్టేబుళ్లు కృష్ణ , సురేష్, నాగేంద్రబాబు, బైక్ దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించినందును గాను వీరిని జిల్లా ఎస్పీ బాలస్వామి అభినందించారు.



# సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మొహమ్మద్ చాంద్ పాషా

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల%శీ% తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారికి కరెక్ట్ ఇన్ఫర్మేషన్ ఇస్తున్నాను. దీనిని ఇంక్వైరీ కరెక్టు చేయాలని సీఎం గారికి కోరుకుంటున్నాము సంగారెడ్డి జిల్లాలో మునిపల్లి మండలంలో గవర్నమెంట్ ల్యాండ్ ఉంది ఏ విలేజ్ లో ఎంత ల్యాండ్ ఉందో సర్వే నెంబర్ ప్రకారం తెలియజేస్తున్నాము ఈ ల్యాండ్ హోరులైన వారికి ఇవ్వాలి కొంతమంది దుండగులు కబ్జా చేసుకున్నారు పొలిటికల్ పార్టీ లీడర్స్ ఏ ల్యాండ్ పేదవారికి ఇవ్వాలి పొలిటికల్ వాళ్ళు ఎట్ల కబ్జా చేసుకుంటారు ల్యాండ్ సర్వే చేస్తున్నాము బుదేరా సర్వేనెంబర్ 37 లో 10 ఎకరాల 38 గుంటలు బోడపల్లి గ్రామం సర్వేనెంబర్ 1999 లో 1. 20 గుంటలు ఈ సర్వే నెంబర్లు లో రామకృష్ణ కబ్జా చేసుకుని పంట పండిస్తున్నారు ఈ సర్వే నెంబర్ భూమి స్మశాన ప్లేస్ ఆయన కబ్జు చేసుకున్నాడు కంకోల్ గ్రామ సర్వేనెంబర్ 37 లో 10 ఎకరాలు లింగంపల్లి గ్రామ సర్వే 147లో 20ఎకరాలు11 గుంటలు ఖమ్మం పల్లి సర్వే నంబర్ 161. లో 9 ఎకరాల 11 గుంటలు 283 లో 12 ఎకరాల మూడు గంటలు టోటల్ మునిపల్లి మండలం లోని గవర్నమెంట్ ల్యాండ్ 64 ఎకరాల 10 గుంటలు వెంటనే ప్రభుత్వము ప్రజలకు పంచాలని డిమాండ్ చేస-్తున్నాం. దాదాపుగా మునిపల్లి మండల్ లో సదాశిపేట మండలంలో సంగారెడ్డి మండల్ లో సంగారెడ్డి జిల్లా ఇల్లు లేని వాళ్లు భూమి లేని వాళ్ళు సంగారెడ్డి కలెక్టర్ గారికి పదివేల దరఖాస్తు పెట్టుకున్నారు ఈ సంవత్సరంలో తేదీ 2. సంవత్సరము 2015 తెలంగాణ చీఫ్ సెక్రటరీ ఇవ్వాలని ఆర్డర్ చేశారు తెలంగాణ ల్యాండ్ కమిషనర్ రేట్ ఇవ్వాలని ఆర్డర్ జారీ చేశారు సంగారెడ్డి కలెక్టర్ గారికి సంగారెడ్డి ఆర్డిఓ గారికి ఇవ్వాలని కలెక్టర్ ఆర్డర్ చేశారు ఇంతవరకు ఎవరికీ ల్యాండ్ ఇవ్వలేదు ఈ పదివేల దరఖాస్తులు మునిపల్లి మండలంలో ఫైలు గైబు చేశారు అప్లికేషన్ కూడా లేవు అన్ని అప్లికేషన్ ఎక్కడ పోయినాయి మునిపల్లి మండల తాసిల్దార్ దీనికి ఆన్సర్ ఇవ్వాలి



సంగారెడ్డి ఆర్డిఓ ఆఫీస్ లో ఫైలు లేవు అప్లికేషన్ ఫామ్స్ కూడా లేవు 9 సంవత్సరాల నుంచి అధికారులు ఏం చేస్తున్నారు 9సంవత్సరాల నుంచి పనిచేయని అధికారులు వెంటనే రాజీనామా చేయాలి సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మమ్మ చాంద్ పాషా డిమాండ్ చేస్తున్నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రజలకు వెంటనే భూమిని ఇప్పించాలి కబ్జా చేసిన నాయకుల పైన చర్య తీసుకోవాలి వాళ్లకు శిక్షించాలి ఎవరు చెప్తే ఆర్డిఓ తాసిల్దార్ పని చేస్తారు తెలంగాణ గవర్నర్ ఆర్డర్ ఇచ్చాడు ఈ అధికారులు వాళు ఎవరు లంచం ఇస్తే వాళ్ల పని చేస్తున్నారు ఈ అధికారులకు ప్రజలు జీతాలు ఇస్తున్నారు ప్రజల అన్యాయం చేస్తున్నారు నాయకులకు బానిసలు అయ్యారు మామ చాంద్ బాషా ప్రజలకు న్యాయం చేసేంతవరకు పోరాటం ఆగదు నా ప్రాణమైన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను ప్రజల కోసం మహమ్మద్ చాంద్ పాషా ప్రాసేవకుడు దయచేసి చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి గారికి ఈ ఫైల్ వెంటనే తీపియ్యాలి మొహమ్మద్ చాంద్ బాషా ఫోన్ నెంబర్ 8 9 7 7 8 33307

# సంగారెడ్డి ఆత్మ కమిటీ నూతన చైర్మన్ కు ఘన సన్మానం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్గా ఎల్లకొండ ప్రభు సోమవారం సంగారెడ్డిలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు కు అలాగే డైరెక్టర్లకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు ప్రభువు తెలిపా రూ. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశిపేటలో కాంగ్రెస్ జెండా ఎగిరేందుకు కార్యకర్తలు ఇప్పటినుంచే కృషి చేయాలని టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్గా సంతోషము ప్రకటిస్తున్నట్లు తెలిపారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలారెడ్డి పాల్గొన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సదాశివపేట సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ లకు తప్పకుండా కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని ఆయన సూచించారు.

# వైద్యులు దేవునితో సమానం:మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ మధుకర్, డాక్టర్ విజేతలను వైద్యుల దినోత్సవ సందర్భంగా మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్ ఘనంగా సన్మానించారు ఈ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ. తల్లి జన్మనిస్తే పునర్జన్మను అందించేది వైద్యుడని,. వైద్యం ఒక ఉన్నతమైన వృత్తి అని అన్నారు. వైద్యులకు దేవునితో సమానంగా భావిస్తారని పేర్కొన్నారు. కరోనా సమయంలో వైద్యులు సూపర్ హీరోలు అన్నారు.

# 144 సర్వే నెంబర్ పై తాసిల్దార్ కు కొండాపూర్ గ్రామస్తుల ఫిర్యాదు.

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండల్ కొండాపూర్ గ్రామంలో 144 సర్వే నంబర్



భూమి రిజిస్ట్రేషన్లు నిలిపివేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కి కొండాపూర్ గ్రామస్తులు సమర్పించారు మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ శివారులో 144 సర్వేనెంబర్ 11 ఎకరాల 37 గుంటల భూమి కొన్ని సంవత్సరాల నుండి గ్రామస్తులకు భూ యజమానులకు గొడవలు జరుగుతున్నాయి ప్రతి ఎన్నికలలో ఇది ప్రభుత్వ భూమి అంటూ రాజకీయ నాయకులు గ్రామస్తులను నమ్మించి అధికారంలోకి రాగానే మీకు ఇళ్ల స్థలాల పంపిణీ చేస్తామని హామీలు ఇవ్వడంతో గ్రామస్తులు ఆ భూమిపై ఆశలు పెంచుకున్నారు ప్రభుత్వ రికార్డులలో పట్టా భూమి ఉండడంతో రెవెన్యూ అధికారులు ఇతరులకు ఇటీవల పట్టాలు చేస-్తున్నారు కార్యకర్త అని ఉండడంతో ఇది ప్రభుత్వ భూమి అని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని గ్రామపతుల పంచాలని వారు డిమాండ్ చేస్తూ ఉన్నరు. కొండాపూర్ గ్రామానికి ఆనుకొని ఉన్న 144 సర్వే నెంబర్ 11 ఎకరాల 37 గుంటల భూమిని గ్రామానికి చెందేలా చూడాలని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. భూ రిజిస్ట్రేషన్లు నిలిపివేసి గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. దీంతో తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు తెలిపిన పహానిలో మరి శేఖర్లు కార్యకర్త అని రాసి ఉన్న ఒరిజినల్ రికార్డులు తమ వద్ద లేవని ఉన్న రికార్డులలో పట్టా అని మాత్రమే రాసి ఉందని ఆయన తెలుపుతూ గ్రామస్తులు ఇచ్చిన పత్రాలను జిల్లా కలెక్టర్కు తెలుపుతానని ఆయన ఆదేశాల మేరకు పని చేస్తానని ఆయన గ్రామస్థులక తెలిపారు కలెక్టర్ ఆదేశాలు వచ్చేంతవరకు 144 సర్వే నెంబర్ రిజిస్ట్రేషన్ నిలుపుదల చేయాలని ఆయనను కోరారు తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం గ్రామస్తులు కొండాపూర్ లో 144 సర్వే నెంబర్ చుట్టూ వేసిన సిమెంట్ పలకలను ఆగ్రహంతో తొలగించారు విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వచ్చి గ్రామస్తులను శాంతింప చేసి ఇది వర్గాలు చర్చించుకోవాలని సూచించారు

# సంగారెడ్డి మద్యం సేవించి పట్టుబడ్డ పది మందికి జైలు శిక్ష.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:మద్యం సేవించి పట్టుబడ్డ 10 మందికి జైలు శిక్ష విధిస్తూ మార్నింగ్ కోర్టు జడ్జి సైకిల్ సోమవారం తీర్పు ఇచ్చారు. సంగారెడ్డిలో ఆరుగురు, పటాన్చెరులో ఇద్దరు, అమీన్పూర్ లో ఇద్దరికీ రెండు జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రూపేష్ హెచ్చరించారు. ప్రతి వాన దారుడు హెల్మెట్ గాని మద్యం గాని సంబంధిత వివరాలు డ్రైవింగ్ లైసెన్స్ అలాగే ఇన్సూరెన్స్ కలిగి అన్ని విధాల ఉండి బండి నడపాలని లేనిచో వారికి కఠినంగా శిక్షలు ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

# వైద్య వృత్తిలో ఉంటూ ఒక నిండు ప్రాణాన్ని కాపాడే వారినే డాక్టర్ అంటారు.. డాక్టర్ శివ రెడ్డి.

కూకట్ పల్లి జులై 01(వాస్తవ తెలంగాణ ) :హైదరాబాద్ నిజాంపేట్ కెఎన్ఆర్ కాలనీలోని శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ లో ప్రపంచ వైద్యుల దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్థోపెడిక్ డాక్టర్ బి రమేష్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అఖిలేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివారెడ్డి, అడ్మిన్ డాక్టర్ దీప్తి పాల్గొని హాస్పిటల్ లో పనిచేసే డాక్టర్స్ కు సిబ్బందికి మెమెంటల్ అందించి కేక్ కట్ చేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో బ్లడ్ డొనేషన్ క్యాప్ నిర్వహించగా అధిక సంఖ్యలో పాల్గొన్న యువతీ యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో ఏ వ్యక్తి కైనా ఉత్తమ చికిత్సను అందించి పేషంట్ ను కాపాడటంలో డాక్టర్లు ఎప్పుడు ముందుంటారని అన్నారు. జన్మనిచ్చేది అమ్మ అయితే ప్రాణం పోసేది వైద్యుడనే నానుడి ఉందని, తదనుగుణంగా డాక్టర్లు 24 గంటలు వైద్య వృత్తిలో ఉంటూ పగలనక రాత్రనక కష్టపడుతూ కరోనా లాంటి ప్రాణాంతక రోగాలు వచ్చినప్పుడు కూడ తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడింది వైద్యులే అన్నారు... వైద్యమనది ఒక వ్యాపారంగా కాకుండా ప్రజలకు సేవ చేసే భాగ్యంగా భావించి వైద్య వృత్తిలో కొనసాగాలని వారు




పిలుపునిచ్చారు.. పెద్దపెద్ద ప్రైవేట్ ఆస్పత్రులలో జరిగే చికిత్స మాదిరిగానే తమ శ్రీమీనాక్షి గ్లోబల్ ఆస్పత్రిలో కూడా మంచి వైద్య చికిత్సను అందించడం జరుగుతుందని అన్నారు. తమ హాస్పిటల్ లో అత్యాధునిక వసతులతో అతి తక్కువ ఫీజ్ తో నాణ్యమైన వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యమని అందులో భాగంగానే శ్రీమీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ ని స్థాపించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెటిక్ డాక్టర్ బి రమేష్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అఖిలేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివారెడ్డి, అడ్మిన్ డాక్టర్ దీప్తి ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో 50 వారాలుగా అన్నదానం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 50 వారాలుగా ఆస్పత్రిలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ప్రతి సోమవారం 500 మందికి అన్నదాన కార్యక్రమం చేస్తున్నట్లు పసల్వాది మాజీ సర్పంచ్ నిర్మల తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినటువంటి రోగులకు వారితో వచ్చినటువంటి ప్రతినిధులకు అందరికీ అన్నదానం చేయడం ఫౌండేషన్ యొక్క ముఖ్య కర్తవ్యం అని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని పురాతన శాస్త్రాల్లో రాసినటువంటి ఈ యొక్క మేలు మా ఫౌండేషన్కు సరిపోతుందని ప్రతి సోమవారం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో అన్నదాన



కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# మాదారంలో గ్రామసభ కంకర క్వారీలు క్రషర్ల ఏర్పాటును నిలిపివేయాలని ఏకగ్రీవ తీర్మానం



జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామసభలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో గ్రామస్తులు కంకర క్వారీలు క్రషర్ల ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ వ్యవహారంపై రేపు మండల జిల్లా అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కోర్ట్ లో 3నెలలుగా కార్మికులకు ఇవ్వని జీతాలు.



**ఆందోళన చేపట్టిన కార్మికులు.**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామంలోని గల్ఫ్ కోర్ట్ ముందు ఆందోళనకు దిగిన కార్మికులు . మాసాపేట మండలంలో ఉన్న గల్ఫ్ కోర్టు లో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదంటూ సుమారు వందమంది కార్మికులు గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. జీతాలు లేక ఇల్లు కూడా గడవడం లేదంటూ కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడ పనిచేయడానికి వివిధ రాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం పనికి వచ్చిన తమకు మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నామని ఇప్పటికైనా తమ సమస్యలను యాజమాన్యం గుర్తించి వెంటనే గీతాలు చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు

# ఉమ్మడి ఫుల్కాల్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

చౌటకూర్,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి కృష్ణ కాంత్ : ఉమ్మడి పుల్కాల్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా శివరత్నం ఉపాధ్యక్షులుగా. అజ్మత్ పాషా. పోచయ్య. ప్రధాన కార్యదర్శిగా మల్లేశం. సంయుక్త కార్యదర్శిగా, సాదక్ అలీ. నర్సింహగౌడ్ కోశాధికారిగా. బోయిని శ్రీనివాస్సలహాదారులుగా లస్కరి ఆంజనేయులు. లక్ష్మీనారాయణ సభ్యులుగా దిగంబర్ , దినేష్ నాయక్ , షాకీర్ పటేల్ .బాలయ్య . మున్వర్ అలీ. కృష్ణకాంత్ .కృష్ణ.లు ఎన్నికయ్యారు. అధ్యక్షులు శివరత్నం మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు రిపోర్టర్స్ అందరికీ



అందుబాటులో ఉంటూ మన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు

# బస్సు కోసం విద్యార్థుల దర్నా

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటలిమండలంలో విద్యార్థుల సౌకర్యార్థం ఆర్.టి.సి బస్సులు నడపాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులతో కలసి స్థానిక సుభాష్ సెంటర్లో దర్నా నిర్వహించి అనంతరం మాట్లాడుతూ మండలంలో ఏ ఒక్క గ్రామానికి బస్సు సౌకర్యం లేక పోవడంతో విద్యార్థులు మండల కేంద్రంలో ఉండే ప్రభుత్వ విద్యా సంస్థలను కాదని దూర ప్రాంతాలకి వెల్లి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందనానారు. కొంత మంది ప్రయివేటు వాహనాలను ఆశ్రయించలేక చదువుకు దూరమవుతున్నారన్నారు. స్వాతంత్యం వచ్చి డేబ్బై అయిదు సంవత్సరాలు పూర్తవుతున్నా గ్రామాలకు బస్సులు నడపలేని దీనావస్థలో ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నవన్నారు. నిత్యం వేలాది మంది మండల కేంద్రానికి,దూరప్రాంతాలకు వెళ్ళే వారు చాలా ఇబ్బందులు ఎదుర్కోవల్సివస్తుందని. బస్సులు నడవకపోతే రామన్నపేట ప్రాంతంలో గ్రామాల విద్యార్థులు విద్యకు దూరమై తమ భవిష్యత్తు అందకారంగా మారుతుందని అన్నారు. వేంటనే ప్రభుత్వ యంత్రాంగం,ఆర్.టి.సి అధికారులు చొరవ చూపి




అన్ని గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో విద్యార్థులతో ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్,గట్టు నరేష్,శివ,మణిచందన్,సన్ని,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

# చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీపీ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు

కూసుమంచి సుధీనం :బొల్లంపల్లి లక్ష్మీ గారి చిత్రపటానికి నివాళు లర్పించిన ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులుకూసుమంచి మండలంలోని గురవాయిగూడెం గ్రామానికి చెందిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి అన్న గారు బొల్లంపల్లి వెంకట్ రెడ్డి సతీమణి శ్రీమతి లక్ష్మి దశదిన కర్మ కర్మ కార్యక్రమానికి హాజరై లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి గారు ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, పోటు లెనిన్ కూసుమంచి ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ రావ్ గట్టుసింగారం మాజీ



సర్పంచ్ చాట్ల పరశురాం, కొండ మైపాల్, జనార్దన్ గౌడ్, మంచా నాయక్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# ఉద్యోగ విరమన అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 02 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:

నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం ఉపాధ్యాయుడు కక్కెరవాడ విరమని అంజి రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ వేడుకలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మరియు సతీమణి అనుపమ రెడ్డి పాల్గొని పదవి విరమణ పోతుందన్న అంజి రెడ్డి వారికి మరయ స్థానిక బదిలీలపై వ వెళున్న ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ... నేను కూడా చదువుకున్నది మొదటగా ఈ స్కూల్ లోనే ఈ య్నెక్క పాఠశాల నీ నేనెప్పుడూ నా జ్ఞాపకాలను మరచిపోను మరియు మ ప్రభుత్వం ముఖ్యంగా విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుంది మా యొక్క ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా ఉంటుంది మరియు త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తుంది మరియు పాఠశాలో ఎలాంటి సమస్యలు ఉన్న మ దృష్టికి తీసుకొనిరండి మేం కలెక్టర్ మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తాం ఆ సమస్యలను పరిస్కరిస్తం అని ఎంఎల్ఏ గారు మాట్లాడారు మరియు వారి వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సంజీవ రెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు %జూటీబ% జిల్లా అధ్యక్షులు గుండు లక్ష్మణ్ గారు, బొజి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు, మన్మథకిషోర్, వెంకట్ రావు,సాయి బాబా ఉపాధ్యాయులు,మరియు దీపక్ రెడ్డి యువ నాయకులు మరియు పలు గ్రామాల స్కూల్ ఉ

# ఒక మారుమూల గ్రామం నుండి 9 దేశంలో దూసుకుపోతున్న వెస్టజ్ మార్కెటింగ్ బిజినెస్ డి.యు.సి.డి డైరెక్టర్ సలీం



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 02 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో జహీరాబాద్ పట్టణం పరిధిలో పద్మశాలి భవనంలో శనివారం వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ పై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న డియుసిడి డైరెక్టర్ సలీం,(11 లక్షలు ప్రతి నెల ఇన్కమ్) మరియు యుసిడి డైరెక్టర్ ఇబ్రహీం,యుసిడి డైరెక్టర్ యాదగిరి పాల్గొని వెస్టీజ్ మార్కెటింగ్ ప్రొడక్ట్ పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం డి. యు. సి. డి డైరెక్టర్ లు మాట్లాడుతూ...ఒక నిరుపేద కుటుంబం నుంచి ధనవంతుడు కావడానికి వెస్టీజ్ మార్కెటింగ్ వల్లనే సాధ్యం అని పేర్కొన్నారు. అనంతరం వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ డియుసిడి డైరెక్టర్ సలీం, మరియు యుసిడి డైరెక్టర్ ఇబ్రహీం,యుసిడి డైరెక్టర్ యాదగిరి విన్నింగ్ టీ ఆధ్వర్యంలో రాయికోడ్ మండలం పరిధిలో సంఘుపూర్ గ్రామానికి చెందిన లత%ఁ%శివ రెడ్డి వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ ద్వారా కారు పాండ్ ద్వారా. 10 లక్షలు గల కారు తీసుకోవడం జరిగిందని ప్రజలకు ఉపయోగపడే ఆర్గానిక్ ఉత్పత్తులు ఉండడం వలన ప్రజలకు అవగానాన్ని కలగాలని ఉద్దేశంతో జహీరాబాద్ నియోజకవర్గంలో వెస్టీజ్ మరియు విన్నింగ్ టీం ఆధ్వర్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుసిడి, గ్రౌండ్ డైరెక్టర్ లు, డైమండ్ డైరెక్టర్ లు, వెస్టీజ్ మార్కెటింగ్ మెంబర్ బృందం

# డాక్టర్స్,చార్టెడ్ అకౌంటెంట్ లను ఘనంగా సన్మానించిన

## –జి జి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి





ఆర్మూర్ జులై 01, వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఆర్మూర్ పట్టణంలోని జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే మరియు చార్టెడ్ అకౌంటెంట్ డే దినోత్సవాలను పురస్కరించుకొని ఆర్మూర్ లోని ప్రముఖ డాక్టర్లను మరియు సిఎ లను ఘనంగా సన్మానించడం జరిగిందని అందులో భాగంగా సిఎ మారుతి పవన్ మరియు డా. ఎండి. హరినారాయణ్ , డా రమణ,డా ఎమ్మెస్ వేంకట్ గౌడ్ దంపతులు ,డా ఎమ్మెస్ ముత్యం రెడ్డి దంపతులు,డా రాజు ఫీజియో తెరఫీ ,డా, రాంప్రసాద్ హొమియోపతి ,డా అజయ్ పిల్లల నిపుణులకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలియచేసి ఘనంగా సన్మానించడం జరిగిందనీ సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో గొప్పదని వైద్యో నారాయణో హరి శాస్త్రాలలో చెప్పడం జరిగింది కనిపించని దేవుడికన్న కనిపించే దేవుడు మిన్న అని డాక్టర్లను ప్రజలు కొలుస్థారని జి జి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి ఎం జె ఎఫ్ లు పేర్కొన్నారు అనంతరం నివేదన్ మాట్లాడుతూ 1991 సంవత్సరం నుండి యావత్తు భారత దేశ వ్యాప్తంగా డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తారని స్వతంత్ర సమరయోధుడు ,రాజకీయవేత్త,ప్రముఖ వైద్యులు భారత రత్నాపురస్కర గ్రహీత డా. బిధాన్ చంద్రా రాయ్ స్మరాకార్థం ఇట్టి కార్యక్రమాన్ని జరుపుకుంటున్నారని తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బెల్దార్ శ్రీనివాస్, డి జె



సునీల్ బొగడమీది కిషన్ తదితరులు పాల్గొన్నారు

# నకిరేకల్ ఎమ్మెల్యేకు సిపిఐ వినతి



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని 100 పడకలు పెంచి నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ సిపిఐ మండల కమిటీ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందించారు. అంతే కాకుండా మండలంలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. చిట్యాల %-% భువనగిరి ఆర్ అండ్ బి రోడ్డు వెంట ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల స్థానంలో టవర్లను ఏర్పాటు చేయించి ప్రమాదలను నివారించుటకు చర్యలు చేపట్టాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ సరిగా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, నిధులు మంజూరు చేసి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని కోరారు. మండల కేంద్రంలో ఆర్ అండ్ బి రోడ్ విస్తరణ ఏర్పాటు చేయడంతో డివైడర్ల మధ్యలో వీధిలైట్లు ఏర్పాటు లేకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, వీధిలైట్లు ఏర్పాటు చేయించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఊట్కూరి శోభ, ఊట్కూరి భగవంతు, రచ్చ యాదగిరి, వీరమల్ల ముత్తయ్య, ఏనుతల రమేష్, గంగాపురం

# చిన్నారులకు దయాకర్ రెడ్డి ఆశీర్వాదం



ఖమ్మం రూరల్: మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్ చిన్నారులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆశీర్వదించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా లోని వంశీకృష్ణ ఫంక్షన్ హాల్లో సోమవారం అశోక్ నాయక్ కుమార్తె, కుమారుని ఓణీల, పంచకట్టు వేడుక జరిగింది. ఈ వేడుకకు హాజరైన దయాకర్ రెడ్డి చిన్నారులను దీవించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు అజ్మీర రామ్మూర్తి నాయక్ , మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర అలంకరణ వేడుకల్లో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



ఖమ్మం వాస్తవ తెలంగాణ: ఈరోజు బల్లెపల్లి లోనీ ప్రైవేటు ఫంక్షన్ లో జరిగిన ఇమ్మడి వెంకటేశ్వర్లు గారి కూతురి నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు పాల్గొన్న ముఖ్య నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు గారు,మల్లిదు జగన్,తుపాకుల ఎలగొండ స్వామి,తాతా రఘురాం,దిరిషల చిన్న వెంకటేశ్వర్లు,బోయినపల్లి లక్ష్మణ్,కొప్పెర ఉపేందర్,బోడ శ్రావణ్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధిద్దాం

కూసుమంచి వాస్తవ తెలంగాణ: భూమికోసం భుక్తి కోసం పేద



ప్రజల విముక్తి కోసం సాగినటువంటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు కడివెండి గ్రామ నాయకులుకామ్రేడ్ దొడ్డి కొమరయ్య ఆయన వీర మరణంతో మొదలైన తెలంగాణ సా-యుధ రైతాంగ పోరాటం 3000 గ్రామాలు విముక్తి చేసుకుని భూస్వాముల చేతిలో నుండి 10 లక్షల ఎకరాలు భూమిని గుంజుకొని పేద ప్రజలకు పంచడం జరిగింది ఈ పోరాటంలో 4000 మంది అమరులైనారు ఇలాంటి మహత్తర పోరాటానికి తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో జులై 4వ తారీఖున ఖమ్మంలో భక్త రావు గారికి కళాక్షేత్రంలో జరుగుతుంది ఈ సదస్సుకు కమ్యూనిస్టు పార్టీ నాయకులు సానుభూతిపరులు రైతులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఐ వెంకన్న అఖిలభారత రైతు కూలీ సంఘం కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి వీరయ్య సబ్ డివిజన్ నాయకులు బుర్ర సైదులు ఐఎఫ్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు గోపి రవి కాంపాటి మధు నాయకులు నల్లగాటి రమేష్ గోపి సత్యం బండి నరేషు వెంకటయ్య వెంకటయ్య

# వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఖమ్మం వాస్తవ తెలంగాణ :ఖమ్మం, జూలై 1: వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ,



మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వ-రరావు అన్నారు. సోమవారం రఘునాధపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. సమీక్షలో మంత్రి రెవిన్యూ, విద్యుత్, వ్యవసాయం, విద్య, పంచాయతీ రాజ్, వైద్యం, ఇర్రిగేషన్, ఆర్ అండ్ బి, స్త్రీ-శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ, పశు సంవర్ధక, ఎక్సైజ్, తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. ధరణిలో 250 పెండింగ్ ఫైళ్లు ఉన్నట్లు, వారంలోగా అన్ని ఫైళ్లను పరిష్కరించాలన్నారు. పోడు భూముల సమస్యలు రెవిన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. మండలంలో ఎన్ని ఇండ్ల పట్టాలు ఇచ్చినది, ఎంతమంది ఇండ్లు కట్టుకున్నది, ఎంతమంది ఇతరులకు అమ్మినది పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. చెరువు శిఖం భూములు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ కు సంబంధించి స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ అప్ గ్రేడ్ చర్యలు చేపట్టి, విద్యుత్ సరఫరా నాణ్యతతో చేయాలన్నారు. మండలంలో అవసరమైన బిటి రోడ్లు, ప్రస్తుత మున్న బిటి రోడ్ల రేనివల్ పనులు పూర్తి చేయాలన్నారు. ఎన్ని డొంక రోడ్లు అడుగుతున్నారు, నిర్మాణానికి ఎంత ఖర్చు వివరాలు సమర్పించాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మొక్కలు నాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, విస్తరణ తొలగించాల్సి రావడం, విద్యుత్ తీగల క్రింద నాటడం, తొలగించాల్సిన పరిస్థితిని నివారించాలన్నారు. మండలంలో విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా వున్నట్లు, లాభదాయక వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వెదజల్లే పద్ధతిని రైతులు పాటించేలా చూడాలన్నారు. పామాయిల్ పెంపకాన్ని ప్రోత్సహించాలని, మొక్కలు వేసుకున్న వారికి సబ్సిడీ వెంటనే అందజేయాలని అన్నారు. కూరగాయలు పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. కూరగాయల మార్కెటింగ్ కు ఏసీ వాహనాలు అందజేయాడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో రూ. 55 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణ లక్ష్యాన్ని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. మండలంలో 51 పాఠశాలలు ఉన్నట్లు, 3101 మంది విద్యార్థులు ఉండగా, పాఠ్యపుస్తకాలు, ఒక జత యూనిఫామ్ అందజేసినట్లు తెలిపారు. మరో యూనిఫామ్ జత త్వరితగతిన అందజేయాలన్నారు. స్వంత అంగన్వాడీలకు భవనాల నిర్మాణం కొరకు స్థల కేటాయింపు చేయాలన్నారు. అన్ని అంగన్వాడీలకు మిషన్ భగీరథ నీరు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని మంత్రి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. కిడ్నీ సమస్యలు ఎక్కువగా వస్తున్నట్లు, దీనిపై న8నివేదిక సమర్పించాలన్నారు. 4 లేన్ల రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, మీడియన్లలో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. అన్ని గ్రామాల్లోని ఓహెచ్ఎస్ఆర్ లకు మిషన్ భగీరథ నీటి సరఫరా అందేలా చూడాలని, క్లోరినేషన్ ప్రక్రియ క్రమం తప్పకుండా చేయాలని ఆయన తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎక్సెల్లెన్సీ నిర్మాణంలో వేగం పెంచాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు పరిశు భ్రంగా ఉంచాలన్నారు. పశువులకు వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాలని, పశువైద్యులు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. గొర్రెల అభివృద్ధి పథకం క్రింద ఎన్ని యూనిట్లు ఇచ్చినది, ఆ యూనిట్లతో గొర్రెలు ఎంత పెరిగింది నివేదిక సమర్పించాలన్నారు. శాఖలు చేపట్టుతున్న పనులు, పనుల పురోగతి, ఎంతకాలంలో పనులు పూ-ర్తయ్యేది సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో రఘునాధపాలెం ఎంపిపి భూక్యా గౌరీ, జెడ్పిటిసి మాలోతు ప్రియాంక, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, ఎఫ్ఆర్ఓ రాధిక, సిడిపిఓ కవిత, వైద్యాధికారి డా. బాలకృష్ణ, ఐటిడిఎ డిఇ రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంచే జారిచేయ-నైనది.

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి అనేది సీఎం లక్ష్యం

### ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 02 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్: నారాయణఖేడ్ నియోజకవర్గంలో శంకర్ పేట్ మండలం పరిధిలో సోమవారం మండల కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 29 మంది కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులకు నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కలను అందజేశారు. అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతు చెక్కులు అందుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి అభినందనలు తెలిపారు ..లబ్ధిదారులు ఏ ఒక్కొరికి ఒక్క పైసా కూడా ఇవ్వవద్దని ఎవరైనా అడిగితే నా వద్దకు వచ్చి నేరుగా ఫిర్యాదు



చేయవచ్చని అన్నారు. అనంతరం ఎమ్మార్వో లకు మరియు సిబ్బంది కూడా కళ్యాణలక్ష్మి అప్లై చేసే ప్రాసెస్ లో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పనీ చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ... మా ప్రభుత్వం ధరణి ప్రక్షాళన చేపట్టింది కాబట్టి ప్రతి ఒక్క పేదవాడికి ముందున్న విధంగా వారి భూములను వారికే వచ్చేటట్టు చేయాలి అధికారులకు ఆదేశించారు మరియు పోడు భూములు సమస్యను కూడా పరిష్కరించాలని కోరుతున్నాను అన్నారు అనంతరం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ముఖ్యంగా క్యాస్ట్ సర్టిఫికెట్ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ లను తొందరగా వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎం ఆర్ ఓ ,మరియు మండల అధ్యక్షులు మధుసూదన్, సంగమేశ్వర్ సెట్,నారాగౌడ్, పెరుమాళ్ గౌడ్ సత్యనారాయణ మాజీ సర్పంచ్, సంతు సేట్,సాయి రెడ్డి,వివిధ మండల మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు .

# ఎక్స్ రే సిబ్బంది ఉపయోగించే మరుగుదొడ్లు: పేరుకే పెద్దాసుపత్రి. వసతులు లేవు సిబ్బంది లేరు





వాస్తవ తెలంగాణ ప్రతినిధి కొండ మల్లేశం గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కొరతతో, సౌకర్యల లేమితో, అరకొర సేవలతో పేరుకే పెద్దాసుపత్రి గా ఉందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. సోమవారం ఆయన జిల్లా ఆసుపత్రిలోని సౌకర్యాలు, సిబ్బంది, సేవలను పరిశిలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భువనగిరి జిల్లా ఆస్పత్రిలో ముఖ్యంగా ఎక్స్ రే డిపార్ట్మెంట్ లో మిషన్ చెడిపోయి సుమారు ఒక సంవత్సరం కావస-్తున్నా , దానిని బాగు చేయకుండా, డైరెక్టుగా ఎక్స్ రే తీస్తున్నారని, దీంతో రేడియాజిస్ట్ లకు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అయ్యే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ప్రతి రోజూ కేవలం 10 నుంచి 15 మంది వరకే ఎక్స్ రే సేవలు అందిస్తున్నారని, కానీ జిల్లా ఆస్పత్రికి రోజుకు సుమారు 40 నుంచి 50 మంది ఎక్స్ రే తీయించుకోవడానికి వస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో మరియు టీ హబ్ లో మరియు ఎమర్జెన్సీ లో మొత్తం కనీసం ఆరుగురు రేడియోలాజికల్ టెక్నీషియన్స్ ఉండాలి. కానీ ప్రస్తుతం ముగ్గురు మాత్రమే పని చేస్తున్నారని ఆయన అన్నారు. అలాగే ఈ సీ జీ టెక్నీషియన్స్ కనీసం ఇద్దరు ఉండాలి, కానీ ఒక్కరూ కూడా లేరని , రేడియాలజిస్ట్ లతోనే ఈ సీ జీ తీయడానికి ఉపయోగి-స్తున్నారని ఆయన తెలిపారు. ఈ సీ జీ హాల్లో, ఎక్స్ రే హాల్లో తప్పనిసరిగా ఏసీ ఉండాలి కానీ ఏసీ ఉన్నా , అది పని చేయడం లేదని, ప్రస్తుతం పని చేస్తున్న టెక్నీషియన్స్ కి తప్పనిసరిగా టీ ఎల్డీ బ్యాడ్జెస్( రేడియేషన్ నమోదు తెలిపే పరికరం ) ఉండాలి , కానీ ఆసుపత్రిలో వాటి ఊసే లేదు. రోజుకు 24 గంటలు పనిచేసే టెక్నీషియన్స్ ఉపయోగించుకోవడానికి మరుగుదొడ్లు సైతం లేవంటే ఆసుపత్రి పరిస్థితి మనకు అర్థం అవుతుందని ఆయన అన్నారు. అటు ఎమర్జెన్సీ లోనూ, ఇటు టీ హబ్ లోనూ మరియు జిల్లా ఆసుపత్రిలోనూ ఉన్న టెక్నీషియన్స్ తోనే పని చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు. వేలాది రూపాయలు ఆసుపత్రి నిర్వహణకు మంజూరైనా, కనీస వసతులు కల్పించకపోవడంలోనూ సిబ్బందిని నియమించడంలోనూ, రోగులకు మెరుగైన వైద్యం అందించడం లోనూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. భువనగిరి ఎమ్మెల్యే కుటుంబ అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి లు తక్షణమే స్పందించి, తగిన సిబ్బందిని నియమించాలని, సౌకర్యాలు మెరుగు పరచాలని, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.

# మండల కేంద్రంలో వరద నీరు,మురికి నీటికి డ్రయినేజీ ఏర్పాటు చేయాలి

### సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట మండల కేంద్రంలో మురుగు కాల్వలు,అండర్ డ్రయినేజీల నిర్మాణాల్లో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య అన్నారు. స్థానిక సమస్యలపై సిపియం ఆద్వర్యంలో నిర్వహించిన పోరుయాత్ర సందర్బంగా సిపియం మండల నాయకత్వంతో కలిసి స్థానిక విజయ హాస్పిటల్,భువనగిరి-చిట్యాల ప్రదాన రహదారి కెనరా బ్యాంకు వద్ద నిలిచిన నీటిని పరిశీలించారు. అనంరతం రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపి మాట్లాడుతూ డ్రయినేజీల నిర్మాణం లేక పోవడంతో నీరు మురికి కూపాలుగా మారి దుర్గందం వెదజల్లుతూ దోమలతో ప్రజలు రోగాలబారిన పడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. డ్రయినేజీ లేక విజయ హాస్పిటల్ నుండి నీరు పోలీస్ స్టేషన్ ముందు వరకు నిత్యం పారుతూ ప్రజలను అనారోగ్యం పాలు చేస్తున్నాయన్నారు. కెనరా బ్యాంకు వద్ద రోడ్డును పల్లంగా నిర్మించడంతో వర్షపు నీరు చెరువులా మారి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. రోడ్డు వెంట నడిచేవారి వస్త్రాలు మొత్తం బురదమయంగా మారుతున్నాయి.ముందు చూపు లేకపోవడంతో నీరు నిల్వ ఉండటం మూలంగా ప్రమాదాలు జరిగే పరిస్థితి ఎర్పడిందన్నారు వెంటనే ఆర్అండ్ బి ,పంచాయతీరాజ్ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్మంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,టౌన్ కార్యదర్శి గాదె నరేందర్,మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్,నాయకులు కందుల హనుమంతు,గొరిగె సోములు,పిట్టల శ్రీనివాస్,మునికుంట్ల లెనిన్,పుట్టల ఉదయ్,అంకం మురళి,ఆవనగంటి శేఖర్,గట్టునరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటలిగ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని రామన్నపేట, నీర్నెముల, శోభనాద్రిపురం, తుమ్మల గూడెం, బోగారం, సిరిపురం, వెల్లంకి కొమ్మాయిగూడెం గ్రామాలలో కోటి ఎస్డిఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాణ్యత విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సిసి రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న పనులతో పాటు ధర్మారెడ్డి పల్లి కాలువ నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమని బాల నరసయ్య, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లారెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల రాజిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గోగు పద్మ సత్తయ్య, ఎండి రేహాన్, గుత్త నర్సిరెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, బడుగు రమేష్, వనం హర్షిని చంద్రశేఖర్, జెల్ల వెంకటేష్, అప్పం లక్ష్మీనర్సు, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ సమాజ్ పోస్టర్ ఆవిష్కరణ



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట డిల్లి లో అఖిల భారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు భవాలియ చేతుల మీదుకు తెలంగాణ ముదిరాజ్ సమాజ్ సంఘం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భం గా తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ లో ముదిరాజ్ లు రాజకీయంగా ,ఆర్థికంగా ,సామాజికంగా వెనకబడ్డారు,ముదిరాజ్ సమాజం మీద పార్టీ లు చిన్న చిన్న చూపు చూస్తున్నాయి అని అన్నారు. ముదిరాజ్ ల అభివృద్ధికి ,ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి, ముదిరాజ్ సమాజ్ సంఘం నిత్యం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ ముదిరాజ్ సమాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో అకాడమీ ఎక్సెన్స్ అవార్డు



### ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం



ఆర్మూర్ జూలై 01, వాస్తవ తెలంగాణ ప్రతినిధి :తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో నగరంలోని న్యూ అంబేద్కర్ భవనంలో టివియువి అకాడమీ ఎక్సెన్స్ అవార్డు నిర్వహించారు. ఈ సందర్భంగా టివియువి ఇంటర్ లో అధిక మార్కులు సాధించి ప్రతిభ కనిపించిన విద్యార్థులకు సన్మానం చేయడం జరుగుతుందని అన్నారు. అకాడమీ ఎక్సెన్స్ అవార్డు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా కళాశాల్లలో టాపర్లు నిలిచిన విద్యార్థులకు 4 సంవత్సరాలు గా టివియువి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నుంచి రాష్ట్రంలో నెం-1 ర్యాంకు సాధించిన అంకిత విద్యార్థిని అభినందించారు. జీవితంలో చదువును మధ్యలో ఆగిపోద్దు. ప్రయాణంలో ఇంటర్ విద్య మొదటి అడుగు. ప్రతి సంవత్సరం ఉన్నత చదువుల్లో ఇలాంటి అవార్డులను తీసుకోవాలని అన్నారు. నిరుద్యోగ సమస్యలు కోసం విద్యార్థులు ఉద్యమాలు చెయ్యాలి తప్ప ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయే విధంగా ఉద్యమాలు చేయ్యదని , నిరుద్యోగ సమస్యలు కోసం ఆమరణ నిరాహారదీక్ష చెస్తున్న మోతిలాల్ దీక్ష విరమణ చేయ్యాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. అలాగే తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ముదిరాజ్ విద్యార్థులు లక్ష్యాలతో చదివితే విజయం మి స్వతం అవుతుందని అన్నారు. డి.ఐ.ఇ.ఓ రవికుమార్ అవార్డులు తిసుకున్న విద్యార్థులు కు శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వ హాస్పిటల్ సుపరిండెట్ ప్రతిమారాజ్, మాట్లాడుతూ మహిళలు జిల్లా లో అధికంగా మహీళలలు టాపర్లు నిలిచారని అన్నారు. విద్యార్థుల చదువు మధ్యలో డ్రగ్స్ మహమ్మారి తో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ అడ్వకెట్ ఆశ నారయణ , టిజెయస్ జిల్లా ఇంఛార్జి లక్ష్మణ్ యాదవ్ టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ సింగ్, టివియువిజిల్లా ఇంఛార్జి నవీన్ టివియువి ,జిల్లా కన్వీనర్ అజయ్, సుభాష్ సన్నీ,అజయ్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028